సంక్షేమ పథకాలతో వెలుగులు

• కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



సంక్షేమ పథకాలను పేదలకు వివరిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి : రాష్ట్రంలోని పేదల అభివృద్ధే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి పల్లెలో ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని అన్నగారిపాళెం పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం ఆయన నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆరాతీశారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను 99శాతం నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్‌ జగన్‌కే దక్కుతుందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తూ జగనన్న జననాయకుడిగా విరాజిల్లుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో కేవలం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ పథకాలను అందజేసేవారని విమర్శించారు. సర్టిఫికెట్లు, రెవెన్యూ సమస్యలపై ప్రజలు కాళ్లు అరిగేలా మండల కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం శూన్యంగా ఉండేదన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటిముంగిటే సేవలు అందిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



ప్రభుత్వ పథకాల లబ్ధిపై ఆరాతీస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

• ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

మర్రిపాడు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బూదవాడలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం ఆయన నిర్వహించారు. తొలుత నూతన గ్రామ సచివాలయ, రైతుభరోసా కేంద్రం భవనాలను ప్రారంభించి మొక్కలు నాటారు. అనంతరం గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని 90 రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వలంటీర్లు ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఆ సమస్యలను ఇప్పటికే మండలాధికారులు సమీక్ష సమావేశం నిర్వహించి పరిష్కరించారని తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న చిన్నచిన్న సమస్యలను ప్రస్తుతం నమోదు చేసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతామన్నారు. అగ్రిమెంట్‌ ద్వారా కొన్న భూములకు సాదాబైనామా ద్వారా పరిష్కారం చూపుతామన్నారు. ప్రతిఒక్కరికీ పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తామని తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌ బొర్రా సుబ్బిరెడ్డి, నాయకులు గంగవరపు శ్రీనివాసులునాయుడు, సర్పంచ్‌ హరిబాబు, ఎంపీటీసీ రమణమ్మ, భేరి ఈశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కన్నపరెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి, కాశిరెడ్డి, సోమల మాధవరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

దివ్యాంగులకు చేయూత



కావలి రూరల్: హ్యాపీ సేవాసంస్థ ఆధ్వర్యంలో వెంగళరావునగర్‌లో దివ్యాంగులకు మంగళవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. దాతలు మొఘల్‌ సమీరా, రసూల్‌ సహకారంతో సరుకులు అందజేశారు. హాపీ సేవా సంస్థ అధ్యక్షుడు సయ్యద్‌ఘనీబాషా, విశ్రాంత తహసీల్దార్‌ మొఘల్‌ సిరాజ్‌బేగ్‌, గౌరవాధ్యక్షుడు ఖాదర్‌బాషా, కరస్పాండెంట్‌ రమణయ్య, విశ్రాంత అధ్యాపకుడు ప్రసాద్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌ సీజ్‌

ఉదయగిరి: దుత్తలూరు రిజర్వ్‌ ఫారెస్ట్‌ పరిధిలోని జామాయిల్‌ చెట్లను జంగాలపల్లికి చెందిన కొందరు అక్రమంగా నరికి ట్రాక్టర్‌లో లోడు చేస్తుండగా దుత్తలూరు ఫారెస్ట్‌ సెక్షన్‌ అధికారి శ్రీనివాసులు మంగళవారం పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను సీజ్‌ చేసి ఉదయగిరి రేంజ్‌ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా ఉదయగిరి రేంజ్‌ అధికారి టీ ఉమామహేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి రేంజ్‌ పరిధిలోని పొగాకు బ్యారెన్ల యజమానులు పొగాకు క్యూరింగ్‌కు కర్రతుమ్మ కలపను మాత్రమే వాడాలని సూచించారు. చింత, వేప, దిరిసెన కలపను అనుమతి లేకుండా వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. బ్యారెన్‌ లైసెన్సులు రద్దు చేయాలని పొగాకు బోర్డుకు నివేదికలు పంపిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు బ్యారెన్ల యజమానులకు నోటీసులు జారీ చేశామని తెలిపారు.

లక్ష్మీపురంలో గ్రామసభ



కలిగిరి: లక్ష్మీపురం గ్రామ సచివాలయంలో జలజీవన్‌ మిషన్‌ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఆర్‌ కళాధర్‌రావు మాట్లాడుతూ 2024 నాటికి ప్రతిఇంటికి కుళాయి ద్వారా తాగునీటిని అందించడం జలజీవన్‌ మిషన్‌ లక్ష్యమన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్‌ ఉన్నందున హర్‌ ఘర్‌ జల్‌ విలేజ్‌గా ప్రకటిస్తున్నామన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్‌ ఏఈ మస్తూద్‌అహ్మద్‌, సర్పంచ్‌ దాసరి కొండమ్మ, సచివాలయ కన్వీనర్‌ మల్లు రియాజ్‌రెడ్డి, జలజీవన్‌మిషన్‌ జిల్లా సలహాదారు శర్మ, పంచాయతీ కార్యదర్శి సురేష్‌, పాల్గొన్నారు.

ఈక్రాప్‌ నమోదుపై తనిఖీ



చేజర్ల: నాగులవెల్లటూరు, ఏటూరు గ్రామాల్లో ఈక్రాప్‌ నమోదును డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి మంగళవారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. వీఏఏలు ఈ–క్రాప్‌ నమోదులో అవకతవలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట తహసీల్దార్‌ బీ శివకృష్ణయ్య, వీఆర్వోలు కేవీఎస్‌ ప్రసాద్‌,కే రాజు, వీఏఏలు, విలేజ్‌ సర్వేయర్లు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు



ఆత్మకూరు: నెల్లూరుకు చెందిన అభిషేకం ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పట్టణంలోని పాఠశాలల విద్యార్థులకు మానవ సేవయే మాధవ సేవ అన్న అంశంపై మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అన్ని తరగతుల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.1000, రూ.500, రూ.300 చొప్పున నగదు బహుమతులు, సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. సంస్థ చైర్మన్‌ అభిషేక్‌రెడ్డి, ఆపస్‌ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతాజీ సుబ్బారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, అమరావతి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం

చేజర్ల: మొక్కలు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయని సొసైటీ అధ్యక్షుడు బీ వీరరాఘవరెడ్డి పేర్కొన్నారు. చేజర్లలో రోడ్డుకు ఇరువైపులా మంగళవారం ఆయన మొక్కలు నాటారు.

పేర్నాటిని ఆశీర్వదించండి

ఆత్మకూరు/ఆత్మకూరురూరల్: తూర్పురాయలసీమ పట్టభద్రుల స్థానానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి కోరారు. మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి పట్టణ, మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాల్లోని పట్టభద్రులను కలుసుకుని ప్రచారం నిర్వహించారు.

టౌన్‌ప్లానింగ్‌ సర్వేను పక్కాగా చేపట్టాలి

ఆత్మకూరు: టౌన్‌ప్లానింగ్‌ సర్వేను పక్కాగా చేపట్టాలని టౌన్‌ప్లానింగ్‌ అధికారి చంద్రశేఖర్‌ సూచించారు. మున్సిపల్‌ కార్యాలయంలో కమిషనర్‌ ఎం రమేష్‌బాబు ఆధ్వర్యంలో టౌన్‌ప్లానింగ్‌ సర్వేపై సచివాలయ సిబ్బందికి మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా టీపీఓ మాట్లాడుతూ ప్రభుత్వం భవిష్యత్‌లో సచివాలయాల్లో రిజిస్ట్రేషన్‌ సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందుకోసం వార్డుల పరిధిలోని ఇళ్లు, ఖాళీ స్థలాలను సమగ్రంగా సర్వే చేయాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి వారధిలా నిలవాలి



ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి, పరిశీలకుడు గురుమోహన్‌ను సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మర్రిపాడు: గృహసారథులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి వారధిలా నిలవాలని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లిలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లకు మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు, ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉంటూ ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అవినీతికి తావులేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే నగదు జమ చేస్తున్నారన్నారు. గృహసారథులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా అని అడిగి తెలుసుకోవాలన్నారు. ఎక్కడైనా పొరపాట్లు జరిగి ఉంటే వెంటనే సరి చేయాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకుడు గురుమోహన్‌ మాట్లాడుతూ సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన వలంటీర్‌ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రస్తుతం వలంటీర్లకు తోడుగా ఏర్పాటు చేసిన ఇద్దరు గృహసారథులను ఏర్పాటు చేశారని, అందరూ ఐక్యంగా ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలన్నారు. తొలుత ఎమ్మెల్యేతో పాటు పరిశీలకుడిని స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ముటుకుందు లక్ష్మిరెడ్డి, సిద్దారెడ్డితో పాటు వలంటీర్లు, గృహసారథులు గజమాల, శాలువాలతో సత్కరించారు. పార్టీ మండల కన్వీనర్‌ బొర్రా సుబ్బిరెడ్డి, జేసీఎస్‌ మండల కన్వీనర్‌ సిద్దంరెడ్డి మోహన్‌రెడ్డి, నాయకులు గంగవరపు శ్రీనివాసులునాయుడు, అమర్‌నాథ్‌రెడ్డి, కాంతారెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్‌ శిక్షణ

దుత్తలూరు: స్థానిక సీడ్స్‌ స్వచ్ఛంద సంస్థలో నిరుద్యోగ యువతకు ఈ నెల 15 నుంచి ఉచిత కంప్యూటర్‌ శిక్షణ అందించనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి రసూల్‌ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 45 రోజుల పాటు కంప్యూటర్‌ శిక్షణతో పాటు పోటీ పరీక్షలకు సైతం అర్థమేటిక్‌ నేర్పించనున్నట్లు వివరించారు. ఆసక్తి కలిగిన యువత ఈ నెల 12వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 94417 67186 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

నేటి నుంచి విద్యార్థులకు పరీక్షలు

ఉదయగిరి/సీతారామపురం: ప్రభుత్వ, ప్రైవేట్‌ పాఠశాలల్లోని 1 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు బుధవారం నుంచి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఉదయగిరి, సీతారామపురం ఎంఈఓ షేక్‌ మస్తాన్‌వలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1 నుంచి 8 తరగతి వరకు క్లాస్‌రూం బేస్‌డ్‌ అసెస్మెంట్‌ (సీబీఏ–2), 9,10 తరగతుల విద్యార్థులకు ఎస్‌ఏ–3 పరీక్షలు నిర్వహించనున్నట్లు వివరించారు. పాఠశాలల హెచ్‌ఎంలు ప్రశ్నాపత్రాలను వారికి కేటాయించిన స్కూల్‌కాంప్లెక్స్‌లు, ఎంఈఓ కార్యాలయం నుంచి తీసుకెళ్లాలని సూచించారు. సీబీఏ పరీక్షలకు సంబంధించి జవాబు పత్రాలను ఓఎంఆర్‌ షీట్‌లో విద్యార్థులతో భర్తీ చేయించాలన్నారు. పరీక్షలు ముగిసిన మరుసటిరోజు జవాబు పత్రాలను మూల్యాంకనం చేసి మార్కులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్‌ చేయాలని సూచించారు.

ఉపాధ్యాయులను సర్దుబాటు చేయండి

చేజర్ల: మండలంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు ఎక్కువగా ఉన్నందున విద్యార్థుల సంఖ్యను అనుసరించి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఆంధ్రప్రదేశ్‌ ఉపాధ్యాయ సంఘం మండలాధ్యక్ష, కార్యదర్శులు బీ వెంకటేశ్వర్లు, జీ ప్రసాద్‌ కోరారు. ఈ మేరకు ఎంఈఓ కళాధర్‌కు మంగళవారం వారు వినతిపత్రం అందజేశారు. ఉన్నత పాఠశాలల్లో 3,4,5 తరగతులను కలపడం వల్ల ప్రాథమిక పాఠశాలల్లో మిగిలిన ఉపాధ్యాయులను ఏకోపాధ్యాయ పాఠశాలలకు సర్దుబాటు చేయాలని కోరారు. సంఘ జిల్లా కార్యదర్శు కిషోర్‌, ఎస్‌ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం



చేజర్ల: మాదక ద్రవ్యాలకు బానిసైతే జీవితాలు నాశనమవుతాయని, విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని ఎస్సై మరిడినాయుడు సూచించారు. చేజర్ల ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలోని విద్యార్థులకు ర్యాగింగ్‌, మాదక ద్రవ్యాల నిరోధంపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ర్యాగింగ్‌తో ఉజ్వల భవిష్యత్‌ నాశనమవుతుందన్నారు. ఆన్‌లైన్‌ గేమ్‌లతో నగదు నష్టపోతారని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదవాలన్నారు. అనంతరం విద్యార్థినులకు దిశ చట్టంపై అగాహన కల్పించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్‌ టీ శ్రీధర్‌, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ



సంగం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు సంగం ఆర్యవైశ్య సంఘ నాయకులు మంగళవారం అల్పాహారాన్ని పంపిణీ చేశారు. సాయంత్రం స్టడీఅవర్స్‌కు హాజరైన విద్యార్థులకు దాతల సహకారంతో అల్పాహారాన్ని అందిస్తున్నామని హెచ్‌ఎం మాల్యాద్రి తెలిపారు. ఆర్యవైశ్య సంఘ నాయకులు వేమా మల్లికార్జునరావు, గునుపూడి గిరిబాబు, రాజా, గోపి, పవన్‌, శ్రీరామ్‌ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలపై భయాన్ని వీడాలి



కొండాపురం: విద్యార్థులు పరీక్షల సమయంలో భయాన్ని వీడాలని ఎస్సై షేక్‌ ఖాజావలి సూచించారు. కొండాపురం ఆదర్శపాఠశాలలోని విద్యార్థులకు పబ్లిక్‌ పరీక్షలపై మంగళవారం ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా చదవడం ద్వారా విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించవచ్చని తెలిపారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రీసర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి



దుత్తలూరులో జాతీయ రహదారి సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ శీనానాయక్‌

దుత్తలూరు: భూముల రీసర్వేను త్వరితగతిన పూర్తిచేయాలని కావలి ఆర్డీఓ వీకే శీనానాయక్‌ అన్నారు. మండలంలోని మందాలపల్లిలో జరుగుతున్న రీసర్వేను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 67–బీజీ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి మండలంలో మారిన డీపీఆర్‌ ప్రకారం స్థల సేకరణ చేపట్టి హద్దులు గుర్తించాలన్నారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్‌ రవీంద్రబాబు, డీఐఓఎస్‌ శ్రీనివాసులు, ఆర్‌ఐ హర్షద్‌అహ్మద్‌, వీఆర్వోలు నవీన్‌, మస్తాన్‌,స్రవంతి, తదితరులు ఉన్నారు.

భూపంపిణీపై ఆర్డీఓ సమీక్ష

వింజమూరు: మండల తహసీల్దార్‌ కార్యాలయంలో భూపంపిణీపై కావలి ఆర్డీఓ శీనానాయక్‌ మంగళవారం సమీక్ష నిర్వహించారు. మండలంలో 313.6 ఎకరాలను 188 మందికి పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తహసీల్దార్‌ సీహెచ్‌ రవీంద్రబాబు వివరించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ తుదిజాబితాను అసైన్‌మెంట్‌ రివ్యూ కమిటీకి పంపుతామని తెలిపారు. అనంతరం నందిగుంటలో రీసర్వేను పరిశీలించారు. డీటీ శ్రీనివాసులు, ఆర్‌ఐ సిరాజ్‌, సర్వేయరు ఖాదర్‌హుస్సేన్‌ పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల ప్రారంభం



కలిగిరి: మండల తహసీల్దార్‌ కార్యాలయం వెనుకవైపు జెడ్పీ నిధులు రూ.5 లక్షలతో చేపడుతున్న సిమెంట్‌ రోడ్డు నిర్మాణ పనులను జెడ్పీటీసీ పాలూరు మాల్యాద్రిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్‌ ఆనం అరుణమ్మ సహకారంతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌ కాటం రవీంద్రారెడ్డి, వార్డు సభ్యులు అవుల ప్రభాకర్‌రెడ్డి, పుల్లా రవి, బాపతి శ్రీనివాసులురెడ్డి, పీఆర్‌ ఏఈ రవీంద్రనాథ్‌, పంచాయతీ కార్యదర్శి చెంచుకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో తనిఖీలు



చేజర్ల: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యారోగ్యశాకాధికారి పెంచలయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేసి వైద్యారోగ్య సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఆశావర్కర్లు, ఏఎస్‌ఎంలతో సమావేశమై యాప్‌లలో నమోదు చేయాల్సిన వివరాలను వివరించారు. రక్త పరీక్షలు, గర్భిణులకు పరీక్షలు, విద్యార్థులకు స్కీనింగ్‌ పరీక్షలను యాప్‌లలో అప్‌లోడ్‌ చేయాలని సూచించారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి మెహతాబ్‌, సీహెచ్‌ఓ చంద్రయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న సచివాలయ కన్వీనర్‌ రాజేంద్ర

ఆత్మకూరురూరల్: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు సమష్టిగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి 2024లో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి బాటలు వేయాలని ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్‌ వల్లభనేని రాజేంద్రనాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని మురగళ్ల, బట్టేపాడు, అప్పారావుపాళెం సచివాలయాల పరిధిలో వైఎస్సార్‌సీపీ నాయకులు, గృహసారథులు, కార్యకర్తలతో మంగళవారం వారు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు సంక్షేమ పథకాలను చేరవేస్తున్నారన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అనంతరం వల్లభనేని రాజేంద్రనాయుడును పలువురు నాయకులు సన్మానించారు. పార్టీ నాయకులు పెమ్మసాని శ్రీనివాసులునాయుడు, శంకరయ్య, రమేష్‌ నాయుడు, లక్ష్మీరెడ్డి, బోయలచిరివెళ్ల సర్పంచ్‌ బొలిగర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌ కరేటి హజరత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా పోలేరమ్మ తిరునాళ్ల



అల్లూరు: నగర పంచాయతీ పరిధిలోని ఆర్డీఆర్‌ కాలనీలో పోలేరమ్మ తిరునాళ్లను మంగళవారం వేడుకగా నిర్వహించారు. ఉదయం పోలేరమ్మకు చద్ది సమర్పించారు. పోలేరమ్మను విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్ధరాత్రి పోలేరమ్మ గ్రామోత్సవాన్ని నిర్వహించనున్నారు. స్థానిక నాయకులు బత్తల సుధాకర్‌, దాసరి పోలయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నూరుశాతం ఉత్తీర్ణతకు సహకరించాలి



వరికుంటపాడు: పదో తరగతి విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపి ఇంటి వద్ద చదివించాలని వరికుంటపాడు జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులురెడ్డి సూచించారు. వరికుంటపాడు, జడదేవి, తూర్పుబోయమడుగుల, అలివేలు మంగాపురం, గువ్వాడి, కాంచెర్వు గ్రామాల్లోని పదో తరగతి విద్యార్థుల ఇళ్లను ఉపాధ్యాయులతో కలిసి మంగళవారం ఆయన సందర్శించి తల్లిదండ్రులకు సూచనలు చేశారు. పరీక్షలు ముగిసే వరకు ఇంటి పనులు చెప్పవద్దని సూచించారు. రాత్రి వేళ, వేకువజామున పిల్లలతో చదివించాలని కోరారు. నూరుశాతం ఉత్తీర్ణత లక్ష్యానికి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఆయన వెంట ఉపాధ్యాయులు మౌలాలి, రాజేశ్వరరావు ఉన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో కలిగిరి విద్యార్థుల సత్తా



జంప్‌రోప్‌లో రాణించిన జెడ్పీహైస్కూల్‌ విద్యార్థులు



బంగారుపతకం సాధించిన కేజీబీవీ విద్యార్థినులు

కలిగిరి: మహారాష్ట్రలోని షిర్డీలో జరిగిన 19వ జాతీయస్థాయి జూనియర్‌ జంప్‌రోప్‌ (స్కిప్పింగ్‌) పోటీల్లో కలిగిరి జెడ్పీ హైస్కూల్‌, కేజీబీవీ విద్యార్థులు సత్తాచాటారు. కేజీబీవీకి చెందిన సీహెచ్‌ సుష్మి, పీ చరణ్య ప్రథమస్థానంలో నిలిచి బంగారుపతకాలు సాధించారు. జెడ్పీ హైస్కూల్‌ విద్యార్థులు ఎస్‌కే సోని ద్వితీయస్థానం, వీ శ్రావణి, ఎం భార్గవ్‌రామ్‌ తృతీయస్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు.

ప్రభుత్వ వైద్యశాలల్లో కాన్పులు సురక్షితం



కలిగిరి: మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

కలిగిరి: ప్రభుత్వ వైద్యశాలల్లో కాన్పులు సురక్షితమని కావలి డిప్యూటీ డీఎంహెచ్‌ఓ బ్రిజిత తెలిపారు. కలిగిరి పీహెచ్‌సీలో వైద్యారోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలతో మంగళవారం ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులు చేయించుకునేలా గర్భిణులకు అవగాహన కల్పించి ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలన్నారు. 108, 104, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌ వాహనాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యాధికారిణి గీతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వరికుంటపాడు: స్థానిక పీహెచ్‌సీలో ఆరోగ్య, ఆశా కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి కరీష్మా మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులపై గర్భిణులకు అవగాహన కల్పించి కాన్పుల లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. అనంతరం ఆశా కార్యకర్తల రికార్డులు పరిశీలించారు. సీహెచ్‌ఓ రాజశేఖరరాజు, పీహెచ్‌ఎన్‌ సుశీలమ్మ, సూపర్‌వైజర్‌ ఎండీ రియాజ్‌, తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం: ప్రభుత్వ వైద్యసేవలపై ప్రజలకు అవగాహన విస్తృతంగా కల్పించాలని కొండాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి నసూరుద్దీన్‌ ఆశాకార్యకర్తలకు సూచించారు. కొండాపురం పీహెచ్‌సీలో ఏఎన్‌ఎంలు, ఆశావలంటీర్లతో మంగళవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆశా కార్యకర్తల రికార్డులను పరిశీలించారు. పీహెచ్‌ఎన్‌ పద్మ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

కుష్టుపై విస్తృత అవగాహన



అనుమసముద్రంపేట: ఆరోగ్య, ఆశాకార్యకర్తలు కుష్టు వ్యాధిపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కుష్టు వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్‌ డాక్టర్‌ జీ వెంకటప్రసాద్‌ సూచించారు. చిరమన పీహెచ్‌సీని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆశా కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా చర్మంపై స్పర్శలేని మచ్చలు ఉంటే పీహెచ్‌సీకి పంపాలన్నారు. గర్భిణులు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలను సకాలంలో అందించాలని సూచించారు. ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు ఉంటే పీహెచ్‌సీలకు పంపి గళ్ల పరీక్షలు చేయించాలని తెలిపారు. వైద్యులు రహ్మతున్నీసాబేగం, జ్యోతిరాణి, వైద్య సిబ్బంది షంషుద్దీన్‌, షఫి, జ్యోతి, సలోమి, ఎంఎల్‌హెచ్‌పీలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రీప్రైమరీ విద్యార్థులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

ఉదయగిరి: మండలంలోని ప్రైవేట్‌ పాఠశాలల్లో 3 నుంచి 5 ఏళ్లలోపు విద్యనభ్యసిస్తున్న ప్రీప్రైమరీ విద్యార్థుల వివరాలను బుధవారం సాయంత్రంలోగా చైల్డ్‌ ఇన్ఫోలో నమోదు చేయాలని పరిశీలకులు కే శివరామిరెడ్డి, ఎం వెంకటేశ్వర్లు, ఎస్‌ శీనయ్య కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఎంఈఓ షేక్‌ మస్తాన్‌వలి సూచనల మేరకు పట్టణంలోని హోలీఏంజెల్స్‌, సెయింట్‌మేరీస్‌, గోమతి, సాధన, రేడియన్స్‌, ఇన్‌స్పైరా ఇంగ్లీష్‌ మీడియం పాఠశాలలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ప్రీప్రైమరీ విద్యార్థుల హాజరు పట్టీలను పరిశీలించి భౌతిక వివరాలు సేకరించి నమోదు చేసుకున్నారు. వారి వెంట సీఆర్పీలు సిద్దయ్య, శ్రీనివాసులు, ఖాదర్‌మొహిద్దీన్‌ ఉన్నారు.

ఆధార్‌ క్యాంప్‌ ప్రారంభం

అల్లూరు: ఇస్కపల్లి జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో ఆధార్‌ స్పెషల్‌ క్యాంప్‌ను మంగళవారం ప్రారంభించారు. తొలిరోజు 30 మందికి ఆధార్‌ సేవలను అందించినట్లు ఎంపీడీఓ శ్రీదేవి తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో ఈ నెల 10వ తేదీ వరకు ఆధార్‌ స్పెషల్‌ క్యాంపులను నిర్వహించనున్నట్లు వివరించారు.